





# క్రైమ్ THE మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

గురువారం 7-05-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్






# అకాల వర్షాల దెబ్బ... నీట మునిగిన వడ్ల కేంద్రాలు

- ప్రారంభం కాని వడ్ల కొనుగోలు కేంద్రాలు, పెరుగుతున్న ఆందోళన
- తడిసిన ధాన్యానికి గిట్టుబాటు ధరపై అనిశ్చితి
- దళారుల దందాకు అవకాశం, రైతు మరింత ఇబ్బందుల్లో
- క్షేత్రస్థాయి పర్యవేక్షణలో ప్రజాప్రతినిధులు



### మంత్రి కొండా సురేఖ

# రాజీనామా చేయాలి

**హిందువులను అవమానించడమే సెక్యులరిజమా?**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.**

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్)**

దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి అయి ఉండి హిందువుల ఆరాధ్య దైవం అయిన శ్రీ రాముడు మీద అనుచిత వ్యాఖ్యలు చేసి కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీసిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెంటనే రాజీనామా చేయాలని లేదా ముఖ్యమంత్రి మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ డిమాండ్ చేశారు.జగిత్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిగా ఉన్న కొండ సురేఖ హిందూ దేవుళ్లను విమర్శించడం సిగ్గుచేటని భేషరతుగా హిందువులకు క్షమాపణ చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఓ ఎమ్మెల్యే వచ్చే జన్మంటూ ఉంటే ముస్లిం అయి పుట్టాలని కోరుకుంటున్న అంటూ హిందువులను హేళన ఈయన చేసి మాట్లాడితే హిందువులు తగిన బుద్ధి చెప్పిన విషయం...

### అకాల వర్షాలకు తడిసిన ధాన్యం..

# ఒక్క గింజ కూడా వృథా కాదు

కలెక్టర్ రాహుల్ శర్మ

- మహాదేవపూర్, సూరారం కేంద్రాల్లో కలెక్టర్ ప్రత్యక్ష పరిశీలన
- తడిసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశాలు
- లారీలు సిద్ధంగా ఉంచాలని ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లకు సూచనలు



# ఫైరింగ్ రేంజ్‌లో పోలీసుల శక్తి ప్రదర్శన..!!

- ఫైరింగ్ ప్రాక్టీస్‌లో పాల్గొన్న సీనియర్ అధికారులు, ఎస్‌హెచ్ఓలు
- ఆయుధాల వినియోగంపై ప్రావీణ్యం పెంపు అవసరమని ఎస్పీ సూచనలు
- ప్రజల భద్రతలో పోలీసుల పాత్ర కీలకమని స్పష్టం





# అకాల వర్షాల దెబ్బ...నీట మునిగిన వడ్ల కేంద్రాలు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా సహా పలు ప్రాంతాల్లో అకాల వర్షాలు రైతాంగాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి. జిల్లాలోని మహాదేవపూర్ మండలంలోని పలు గ్రామాలలో వరి కోసి కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యం భారీ వర్షాలకు తడిసి ముద్దయ్యాయి. కొనుగోలు కేంద్రాలు నీట మునిగిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

### ప్రారంభం కానీ కొనుగోలు ప్రక్రియ..

ప్రభుత్వం ముందుగానే వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించి నప్పటికీ, చాలా చోట్ల ఇప్పటికీ కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కాలేదు. ఫలితంగా రైతులు తమ ధాన్యాన్ని కాపాడుకోవడానికి రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. వర్షపు నీటిలో తడిసిన వడ్లు నాణ్యత కోల్పోతుండటంతో రైతులకు భారీ నష్టం వాటిల్లుతోంది. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతుల కొరత స్పష్టంగా కనిపిస్తోంది. తడవకుండా నిల్వ చేయడానికి సరైన షెడ్లు లేకపోవడం, త్రిప్పలు, తార్పాలిన్లు అందుబాటులో లేకపోవడం రైతుల సమస్యలను మరింత పెంచుతోంది. కొన్నిచోట్ల కేంద్రాలు పూర్తిగా నీట మునిగిపోవడంతో ధాన్యం నిల్వ చేయడమే కష్టంగా మారింది.

### అకాల వర్షం..దళారులకు అవకాశం

ఇక అధికార యంత్రాంగం స్పందన కూడా ఆశించినంతగా లేకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "వర్షాలు పడే ముందు కొనుగోలు ప్రారంభించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు" అంటూ రైతులు విమర్శిస్తున్నారు. దళారులు మాత్రం ఈ పరిస్థితిని తమకు అనుకూలంగా మార్చుకుని తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపిసు _న్నారు. అకాల వర్షాలతో పంట నష్టపోయి ఇప్పటికే ఆర్థికంగా దెబ్బతిన్న రైతాంగం, ఇప్పుడు కొనుగోలు ఆలస్యం కారణంగా మరింత కష్టాల్లో పడుతోంది.

### క్షేత్రస్థాయిలో పర్యవేక్షణలో సర్పంచ్, ఉపసర్పంచ్..

అకాల వర్షాల కారణంగా నీట మునిగిన వరి కొనుగోలు కేంద్రాలను సూరారం గ్రామ సర్పంచ్ మేకల శంకరమ్మ, ఉప సర్పంచ్ చల్ల చిన్నన్న క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి, అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా గమనించారు. నీటి ముంపుతో వరి సంచులు తడవడం, రైతులు తీవ్ర ఇబ్బందులు పడడం వంటి సమస్యలను వారు గుర్తించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేకల శంకరమ్మ మాట్లాడుతూ, వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వెంటనే తగిన చర్యలు తీసుకుని వరి రక్షణకు చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి, తడిసిన ధాన్యాన్ని వెంటనే ఎండబెట్టే ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉప సర్పంచ్ చల్ల చిన్నన్న మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కొరత వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. రైతుల శ్రమ వృథా కాకుండా ఉండేందుకు వెంటనే తాత్కాలిక షెడ్లు, నీరు వెళ్లే మార్గాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రైతులతో మాట్లాడిన ప్రజాప్రతినిధులు, వారి సమస్యలను విన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ పర్యటనలో గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు తడిసిన ధాన్యం.. ఒక్క గింజ కూడా వృథా కాదు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి**
రైతులకు ఇబ్బంది లేకుండా ఆకాలవర్షానికి తడిసిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం మహాదేవపూర్ మండలంలోని మహదేవ పూర్, సూరారం గ్రామాలలో పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యం పరిస్థితిని స్వయంగా పరిశీలించి, రైతులతో ముకాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందొద్దని, తడిసిన ధాన్యాన్ని తక్షణమే కాటారంలోని అన్నపూర్ణ పారబాయిల్ రైస్ మిల్ తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు మరియు రవాణా, దిగుమతి ప్రక్రియలో ఎలాంటి జాప్యం కాకుండా పర్యవేక్షణకు మిల్లుల వద్ద ప్రత్యేక సిబ్బందిని నియమించాలని పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే కొనుగోలు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ లేకుండా కేటాయించిన రైస్ మిల్లులకు వెంటనే రవాణా చేయాలని డీఎంకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం రవాణాకు లారీలు అందుబాటులో ఉంచాలని, ఇబ్బంది లేకుండా చూడాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, పౌర సరఫరాల సంస్థ డీఎం రాములు, ఎంపిడిఓ రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముల్కల శ్రీనివాస్ రెడ్డి మరియూ పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని గువ్వలగూడెం గ్రామంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి దాదాపు 28 నెలలు గడుస్తున్న ఎన్నికల ముందు యువకులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసపూరిత మాటలతో కాలయాపన చేస్తుందన్నారు. ప్రతి ఏడాది లక్ష ఉద్యోగాలు




ఇస్తామని జాబ్ క్యాలెండర్ ప్రకటించడంతో పాటు నిరుద్యోగ భృతి కల్పిస్తామని, చదువుకునే ప్రతి విద్యార్థినికి స్కూటీని ఉచితంగా అందిస్తామని, రాజీవ్ వికాస పథకం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తానని చెప్పిన ప్రభుత్వం మొండి చేయి చూపించిందన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయకపోవడంతో పాటు సమస్యలు పరిష్కరించాలని అడిగిన వారిని అక్రమంగా అరెస్టు చేస్తూ నిరంకుశ పాలన కొనసాగిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రాష్ట్రంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## మంత్రి కొండా సురేఖ
# రాజీనామా చేయాలి

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్)** కొండా సురేఖ గుర్తుంచుకోవాలని అన్నారు. తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులున్న నిధులు తేవడం చేతకావడం లేదన్న కొండ సురేఖ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మామునూర్ వద్ద ఎయిర్ పోర్ట్, స్మార్ట్ సిటీ కింద కేంద్ర నిధులు,గిరిజన విశ్వవిద్యాలయం, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఎవరు ఇచ్చారో తెలుసుకొని మాట్లాడాలని కేవలం మంత్రి సురేఖ తన పదవిని కాపాడుకోవడానికి మాత్రమే ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. బిజెపి వాళ్లకు ఎక్కడ పని లేదని దేవుని పేరు మీద ఓట్లు అడుగుతారని మోడీతో మీటింగ్ పెట్టి నాలుగు ముక్కలు హిందీలో మాట్లాడించి పంపిస్తారని విమర్శించడం కాంగ్రెస్ పాలకులకు పాలించడం చేతకాకనేనని మరి రాహుల్ గాంధీ వరంగల్ వచ్చినప్పుడు ఏ భాష మాట్లాడారో మంత్రి సురేఖ గుర్తెరగాలని అన్నారు. మంత్రి సురేఖ భేషరతుగా క్షమాపణ చెప్పకుంటే ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు.కాంగ్రెస్ అంటేనే ముస్లింల పార్టీకి బహిరంగంగా చెప్పుకునే కాంగ్రెస్ నాయకులకు హిందుత్వాన్ని విమర్శించడం ఫ్యాషన్ అయిందన్నారు. గతంలో కూడా పార్లమెంటు సాక్షిగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హిందూ దేవి దేవతలు హింసావాదులని అందుకే వారి చేతుల్లో ఆయుధాలు ఉంటారని హిందూ దేవుళ్లను హేళన చేసి మాట్లాడరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూమతంలో పెళ్లి కానోళ్లకు ఒక దేవుడు పెళ్లి అయిన వారికి ఒక దేవుడు ఇద్దరు పెళ్ళాలు ఉన్న వాళ్లకు ఒక దేవుడు తినే వారికి ఒక దేవుడు తాగేవారికి ఒకదేవుడు అంటూ విమర్శించారని అన్నారు.ఇలాంటి వ్యాఖ్యలు తెలంగాణ ప్రజలు మర్చిపోకముందే మందుల సామేలు అనే ఎమ్మెల్యే సంస్కృతంలోని మంత్రాలను బూతు పదాలతో పోల్చడం తెలంగాణ ప్రజలు మర్చిపోకముందే దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిని అన్న విషయం మరిచిపోయి కోట్లాది హిందువుల హృదయాలను మంత్రి కొండా సురేఖ గాయపరిరిచిందన్నారు. అలాంటప్పుడు దేవాదాయ ధర్మాదాయ శాఖను రద్దుచేసి హిందూ దేవాలయాలపై పెత్తనాన్ని ప్రభుత్వం విరమించుకొని హిందూ మతాధిపతులకి అప్పగించాలని డిమాండ్ చేశారు.లేదంటే మసీదులను చర్చిలను దేవాదాయ ధర్మాదాయ పరిధిలోకి తీసుకువచ్చి నప్పుడే అసలైన సెక్యులరిజం అన్నారు.సెక్యులరిజం ముసుగులో హిందువులనుద్దేశించి ఏది మాట్లాడినా చెల్లుతుందని అనుకుంటే నాలుక చీరేస్తామని హెచ్చరించారు.ఈసమావేశంలో బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ జిల్లా కోశాధికారి సుంకేటి దశరథరెడ్డి బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు బైరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు..

# ఫైరింగ్ రేంజ్‌లో పోలీసుల శక్తి ప్రదర్శన..!!

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి**వరంగల్ జిల్లా అమ్మవారి పేట ఫైరింగ్ రేంజ్‌లో నిర్వహించిన వార్షిక మొబిలైజేషన్ శిక్షణ లో భాగంగా భూపాలపల్లి జిల్లా పోలీసు సీనియర్ అధికారులు మరియు ఎస్‌హెచ్‌ఓ లు ఫైరింగ్ ప్రాక్టీస్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ (ఐపిఎస్) హాజరై అధికారుల ఫైరింగ్‌ను స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో ఆయుధాల పనితీరు ను పరిశీలిస్తూ, ఎస్పీ కూడా వివిధ రకాల ఆయుధాలతో ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఆయుధాల వినియోగంలో నైపుణ్యం పెంపొందించు కోవడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో వేగంగా, సమర్థవంతంగా స్పందించే సామర్థ్యం పోలీసు సిబ్బందిలో పెంపొందుతుందని తెలిపారు. ప్రతి పోలీసు అధికారి ఆయుధాల వినియోగంపై పూర్తి ప్రావీణ్యం సాధించాల్సిన అవసరం ఉందని సూచించారు. అలాగే, సీనియర్ అధికారులు మరియు ఎస్‌హెచ్‌ఓలు తమ సిబ్బందికి ఫైరింగ్ ప్రాక్టీస్‌పై పూర్తి అవగాహన కల్పించాలని, ఫైరింగ్ గ్రౌండ్‌లో పాటించాల్సిన నియమ నిబంధనలను స్పష్టంగా వివరించాలని ఆదేశించారు. ప్రజల భద్రతలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని, శిక్షణను అభ్యసించడం ముఖ్యమని తెలిపారు. తుపాకులతో విధులు నిర్వహించే అధికారులు తగు జాగ్రత్తలు పాటించాలని, శిక్షణా కార్యక్రమాలు పోలీసుల ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి శాంతిభద్రతల పరిరక్షణకు దోహదపడ తాయని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రతి అధికారి అప్రమత్తత, క్రమశిక్షణ, సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ సంపత్ రావు, కాటారం డిఎస్పి సూర్యనారాయణ, సి.ఐలు, ఆర్.ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల కష్టాలపై అధికారుల నిర్లక్ష్యం..బీఆర్ఎస్ నాయకుడి ఫైర్

- సూరారం గ్రామంలో క్షేత్రస్థాయి పర్యవేక్షణ
- రైతుల సమస్యలు తెలుసుకున్న లింగంపల్లి శ్రీనివాసరావు
- వెంటనే కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్
- అనుకూల వ్యక్తులకు లారీ టెండర్లు? సివిల్ సప్లైపై తీవ్ర ఆరోపణలు
- పారదర్శకత లేక టెండర్ వ్యవస్థపై ప్రశ్నలు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం మరియూ అంబట్ పల్లి గ్రామాలలోని నీట మునిగిన వరి కొనుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ మండల (మాజీ..) అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అకాల వర్షాలతో కేంద్రం పూర్తిగా నీట మునిగిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని ఆయన ప్రత్యక్షంగా గమనించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన రైతులతో మాట్లాడిన శ్రీనివాసరావు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దీనిపై స్పందించిన లింగంపల్లి శ్రీనివాసరావు, కొనుగోలు కేంద్రాల్లో సరైన ఏర్పాట్లు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. వర్షాల ముందు జాగ్రత్తలు తీసుకుని ఉంటే ఈ పరిస్థితి రాకపోయేదని ఆయన అన్నారు. రైతుల కష్టం వృథా కాకుండా ఉండేందుకు వెంటనే తడిసిన వరిని రక్షించే చర్యలు తీసుకోవాలని, తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.




**లారీ టెండర్లలో 'ఫేవరిటిజం' ఆరోపణలు..**

జయశంకర్ జిల్లా మహాదేవపూర్, కాటారం, మహా ముత్తారం, మల్హార్ మండలాలలోని వరి కొనుగోలు కేంద్రాల్లో పరిస్థితి రోజురోజుకీ విషమంగా మారుతోంది. సివిల్ సప్లై అధికారుల అనుకూల వ్యక్తులకు లారీ టెండర్లు కేటాయిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు, టెండర్ పొందిన యాజమాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలు సమయానికి పంపడంలో తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తున్నట్టు రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో కేంద్రాల్లో కొనుగోలు చేసిన వడ్లు నిల్వగానే పేరుకుపోతున్నాయి. ఇటీవల కురిసిన అకాల వర్షాల నేపథ్యంలో ఈ పరిస్థితి మరింత ప్రమాద కరంగా మారింది. తడిసిపోతే పంట నష్టపోతుందనే భయంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవు తున్నారు. "రోజుల తరబడి వడ్లు కేంద్రాల్లోనే ఉన్నాయి... లారీలు రావడం లేదు... అధికారులు పట్టించుకోవడం లేదు" అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కష్టపడి పండించిన పంటకు సరైన ధర దక్కుతుందా లేదా అన్న అనుమానంలో ఉన్న రైతులకు, ఇప్పుడు నిల్వ సమస్య కొత్త కష్టంగా మారింది. ఈ పరిస్థితిపై మండల రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టెండర్ వ్యవస్థలో పారదర్శకత లేకపోవడం వల్లే ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని ఆరోపిస్తున్నారు.



# అమ్మానాన్నల స్మృతిలో సేవా కార్యక్రమాలు

**చిట్కుల్‌లో నీలం మధు ముదిరాజ్ నివాళి**



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 06:** కన్నవారు చూపిన సేవా మార్గంలో నడుస్తూ వారి జ్ఞాపకాలను ప్రజల గుండెల్లో నిలుపుకోవడం లక్ష్యంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ తెలిపారు. బుధవారం చిట్కుల్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో తన తల్లిదండ్రులు స్వర్గీయ నీలం రాధ, నిర్మల్ గార్ల 5వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి కాంస్య విగ్రహాలకు పూలమాలలు వేసి భావోద్వేగంతో నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తల్లిదండ్రులు నేర్పిన క్రమశిక్షణ, నలుగురికి సహాయం చేయాలనే తపనే తనను ప్రజా సేవలో నిలబెట్టాయని అన్నారు. పదవులు ఉన్నా లేకపోయినా సామాన్య ప్రజల కష్టాల్లో తోడుండటమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. తల్లిదండ్రుల స్మారకార్థం నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల స్థానిక ప్రజలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంలో నీలం మధు ముదిరాజ్ కుటుంబం ఎల్లప్పుడూ ముందుంటుందని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, అభిమానులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబట్ పల్లిలో పదవ తరగతి టాపర్లకు ఘన సన్మానం

**- కలెక్టర్ ఆదేశాలతో మెరిసిన ప్రతిభకు గుర్తింపు**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు అంబట్ పల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందిస్తూ, వారికి శాలువాలు కప్పి స్మారక చిహ్నాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంబట్ పల్లి ఉపసర్పంచ్ సంజీవ్ మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజబాబు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల విజయంతో గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చారని కొనియాడారు.




# రైతు వడ్లు నీటిలో..ప్రభుత్వం మాటల్లోనేనా 'రైతు సంక్షేమం'?

- సూరారం ఘటనపై బీఆర్ఎస్ ఫైర్... అధికారుల వైఫల్యంపై తీవ్ర విమర్శలు
- ముందస్తు చర్యలు ఎక్కడ? రైతుల నష్టానికి బాధ్యత ఎవరిది అని నిలదీత
- రాజకీయ ప్రచారమే గాని, నేలస్థాయి పనులు శూన్యమని ఆరోపణ

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి**

జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రం అకాల వర్షాలకు పూర్తిగా నీట మునిగిపోవడంతో రైతుల కష్టార్జిత పంట నాశనం కావడం తీవ్ర ఆగ్రహానికి దారి తీసింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు కేంద్రాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా సూరారం మాజీ సర్పంచ్ నాగుల లచ్చిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వర్షాలు పడే సూచనలు ముందుగానే ఉన్నప్పటికీ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస రక్షణ చర్యలు లేకపోవడం వల్ల రైతుల వడ్లు నీట మునిగిపోయాయని ఆరోపించారు. "రైతు కష్టాన్ని ఇలా నీటిలో కలపడం ప్రభుత్వానికి సిగ్గుగా అనిపించదా? వడ్లను కాపాడే బాధ్యత ఎవరిది? అధికారులు ఎక్కడున్నారు?" అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. రైతుల పట్ల ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,




మాటల్లో మాత్రమే రైతు సంక్షేమం చెబుతూ, కార్యాచరణలో పూర్తిగా విఫలమైందని ఘాటుగా విమర్శించారు. రాజకీయాలకతీతంగా వెంటనే రైతులకు పూర్తి నష్టపరిహారం చెల్లించాలని, కొనుగోలు కేంద్రాల్లో తక్షణ చర్యలు తీసుకుని మిగిలిన వడ్లను రక్షించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులతో కలిసి రోడ్లపైకి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. స్థానిక రైతులు కూడా తమ వేదనను వ్యక్తం చేస్తూ, "మా కష్టం అంతా నీటిలో పోయింది... మాకు న్యాయం ఎప్పుడు?" అంటూ కన్నీరు మున్నీరయ్యారు.



## సింగిల్ విండో చైర్మన్ గా చింతల దామోదర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

**చౌటుప్పల్, మే 6, క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం 2020 సంవత్సరంలో ఎన్నుకోబడిన కమిటీలను తిరిగి పునరుద్ధరించాలని కొత్తగా సింగిల్ విండో కు ఎన్నికలు అయ్యి కొత్త పాలకవర్గం వచ్చి బాధ్యతలు స్వీకరించేంతవరకు పాత పాలకవర్గాన్నే కొనసాగించాలని అధికారులను హైకోర్టు ఆదేశించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా సహకార అధికారి ఉత్తర్వు ఆర్ సి నెంబర్ 263 /2025-సి ప్రకారం బుధవారం సంఘ చైర్మన్ గా చింతల దామోదర్ రెడ్డి, సభ్యులుగా చెన్న గొని అంజయ్య గౌడ్, బాలెం నర్సిరెడ్డి, గుండెబోయిన రూపమ్మ, దూర్కా కృష్ణ, పబ్బతి వెంకటయ్య, దొడ్డి శ్రీశైలం, బొడ్డు పద్మ, సప్పిడి వెంకట్ రెడ్డి, భాత రాజు సాయిలు, పానుగోతు సూర, దౌడీ బాలరాజు, దుబ్బాక శశిధర్ రెడ్డి లు తిరిగి బాధ్యతలు స్వీకరించినట్లు సంఘ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి పత్రికకి ఇచ్చిన ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు.

## ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి -జిల్లా కార్యదర్శి చెక్క వెంకటేష్



**చౌటుప్పల్,మే 06, క్రైమ్ మిర్రర్:** ఆలేరు పట్టణంలో ఈ నెల 20న జరిగే తెలంగాణ ప్రజానాట్యమండళి జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెక్క వెంకటేష్ పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే కళా ఉద్యమాలకు ప్రజానాట్యమండలి ఎప్పటికప్పుడు ముందుంటుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి కళాకారులు ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభల సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలు, నాటకాలు,ప్రజా చైతన్య గీతాలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజల సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణలు నిర్ణయించేందుకు ఈ మహాసభలు వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. అనంతరం జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్, సీపీఐ నారాయణపురం మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ, సిపిఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్, మారగోని నాగరాజు, పల్లె గోపాల్ రెడ్డి, దాసరి అంజయ్య ,ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పిఆర్ 126 వరి ధాన్యం కొనుగోలు చేయాలి

**కాటాలు వేసిన ధాన్యం బస్తాలు సమీప మిల్లులకు తరలించే అవకాశం ఇవ్వాలి**

**గన్ని సంచులు సరఫరా చేయాలి**

**తహశీల్దార్ కార్యాలయం వద్ద మల్లుపల్లి రైతులు ఆందోళన**

**ప్రజా సంఘాలు మద్దతు**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కొణిజర్లమండల పరిధిలోని మల్లుపల్లి, పల్లిపాడు తదితర గ్రామాల్లో పండించిన పిఆర్ 126 వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, కాటాలు వేసిన ధాన్యం బస్తాలు సమీప మిల్లులకు తరలించే అవకాశం కల్పించాలని, గన్ని సంచులు సరఫరా చేయాలి అని డిమాండ్ చేస్తూ బుధవారం కొణిజర్ల తహశీల్దార్ కార్యాలయం వద్ద మల్లుపల్లి రైతులు నిరసన వ్యక్తం చేశారు.
రైతుల ఆందోళన కు తెలంగాణ రైతు సంఘం, గిరిజన సంఘం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ గత నలభై ఏభై రోజులు గా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాసులు పోసి రైతులు కటాలు కోసం ఎదురుచూస్తున్న గన్ని సంచులు సరఫరా లేదు కటాలు కావడం లేదు అని లారీలు అందుబాటులో లేకపోవడంతో సమస్యలు తీవ్రంగా ఉన్నాయి అని అన్నారు స్థానిక రైస్ మిల్లులకు ధాన్యం బస్తాలు తరలింపు అవకాశం ఉంటే రైతులు తమ స్వంత ట్రాక్టర్లు తో బస్తాలు తరలింపు చేస్తారని అన్నారు.
ఈ సందర్భంగా మండల డిప్యూటీ తహశీల్దార్ రాము, మరియు వ్యవసాయ శాఖ మండలాధికారి బాలాజీతో రైతులు, ప్రజా సంఘాల నాయకులతో చర్చలు జరిపి న్నారు రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్, మరియు డిప్యూటీ తాసిల్దార్ ద్వారా జిల్లా సివిల్ సప్లై అధికారులతో ఫోన్‌లో సమస్యలు వివరించారు దీంతో అధికారులు స్పందించి, పిఆర్ 126 వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. రైస్ మిల్లర్లు అదనపు తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అలాంటి సమస్యలు రాకుండా అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. అలాగే వెంటనే గన్ని సంచులు అందజేసి, కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. అనంతరం వరి ధాన్యం కొనుగోలు సమస్యపై వినతి పత్రాన్ని అధికారులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు తాళ్ళపల్లి కృష్ణ, జిల్లా సీనీయర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య, సిఐటియు జిల్లా నాయకులు చెరుకుమల్లి కుటుంబరావు,మల్లుపల్లి మాజీ సర్పంచ్ రాయల నాగేశ్వరరావు, కోయిన్ని భద్రయ్య, దామా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కమిటీలో పారదర్శకత లోపం

**- అర్హుల్ని పక్కనపెట్టి అనుచరులకు ప్రాధాన్యం?**

**- సర్పంచ్ అనుకూల వర్గాలకు కేటాయింపులు?**

**- వార్డ్ మెంబర్లకే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అనుసరించాల్సిన మార్గదర్శకాలు పూర్తిగా పక్కన పడుతున్నాయన్న ఆరోపణలు వెలువడుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సర్పంచ్, వార్డ్ మెంబర్లు లేదా వారి అనుకూల వర్గాలకు ఇండ్ల కేటాయింపు జరగకూడదని స్పష్టంగా ఉన్నప్పటికీ, మహాదేవపూర్ మండలంలోని ఓ గ్రామంలో ఇందుకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. స్థానికంగా లభ్యమైన సమాచారం మేరకు, లబ్ధిదారుల ఎంపికలో అర్హతలను పరిగణనలోకి తీసుకోవడం కంటే సర్పంచ్‌కు అనుకూలంగా ఉన్న వ్యక్తుల పేర్లు జాబితాలో చేర్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతే కాకుండా, ప్రజా ప్రతినిధులైన వార్డ్ మెంబర్లకే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం గ్రామస్థుల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఇందిరమ్మ ఇండ్ల పథకం అసలు ఉద్దేశం పేద, నిరుపేద కుటుంబాలకు నివాస సౌకర్యం కల్పించడం. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో అర్హులైన లబ్ధిదారులు పక్కనపడుతూ, ప్రభావశీలులకే లబ్ధి చేకూరుతున్నదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.





దీంతో గ్రామస్థులు ఈ ప్రక్రియపై పారదర్శకత లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, పూర్తి స్థాయి విచారణ జరిపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో సొంతింటి కల తీరుతుంది

**మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు**

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు మున్సిపాలిటీలోని లకినేనిగూడెం 3వ వార్డుకు చెందిన పాశం యాదిరెడ్డి గారి నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమము చండూరు మున్సిపాలిటీ పాలకవర్గం ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ పేదల సొంత ఇంటికాలను నెరవేర్చే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎన్నో కుటుంబాలకు సంతోషాన్ని అందిస్తుందని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం పేదలకు ఒక వరం లాంటిదని తెలిపారు ఈ సందర్భంగా పాశం యాదగిరి రెడ్డి దంపతులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి గృహ ప్రవేశ కార్యక్రమముకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిల్ సభ్యులు బుషిపాక వాసు, కోడి సుష్మవెంకన్న, కటకం రమేష్ కో-



ఆప్షన్ సభ్యులు గౌరవ కల్లెట్ల చంద్రకళ మారయ్య, షేక్ ఖలీల్, మొగుదాల సత్తమ్మ వెంకన్న, షేక్ సలీమా షరీఫ్ గార్లు, వార్డ్ ఆఫీసర్స్ జి. శ్రీరాములు, సాయిరాం మరియు బిల్ కలెక్టర్ జి. రమేష్ పాల్గొనడం జరిగింది.



## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న రాజ్యసభ ఎంపీ వేం నరేంధర్ రెడ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మే06:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవాలయంలో రాజ్యసభ ఎంపీ వేం నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలసి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నరేంధర్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఆ తర్వాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఆలయ అర్చకులు వేద మంత్రాల నడుమ ఆయనకు సంప్రదాయాల ప్రకారం స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ విశేషాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సుభిక్షం, శాంతి, అభివృద్ధి కోసం స్వామి వారి ఆశీస్సులు కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష , కార్యదర్శులుగా మల్లెల శ్రీశైలం, బండ బీరయ్య ఎన్నిక





**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మే06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో నిన్న జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆత్మకూరు(ఎం)మండల మహాసభలో మండల అధ్యక్ష , కార్యదర్శులుగా మల్లెల శ్రీశైలం, బండ బీరయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ మహాసభలో జిల్లాలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి అన్ని గ్రామాలలో సేద్యం చేసుకుంటున్నా ప్రభుత్వ భూములకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని, ప్రభుత్వ నిధులు భూములను పేదలకు పంపిణీ చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలీ ఎనిమిది వందల రూపాయలు ఇవ్వాలని, జిరామ్ జి చట్టాన్ని రద్దుచేసి పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, ఉపాధి హామీలో 200 రోజుల పని దినాలు కల్పించి, పని ప్రదేశంలో నీడ కోసం టెంట్, తాగడానికి నీళ్లు, మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కూడా కూలీలకు కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలను అమలు చేయాలని తీర్మానం చెయడం జరిగింది. అనంతరం 11 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ఉపాధ్యక్షులుగా తుమ్మలగూడెం యాదయ్య, పొన్నం అండాలు, సహాయ కార్యదర్శులుగా కూరెల్ల నాగయ్య, గాజుల ఎల్లయ్య కమిటీ సభ్యులుగా కూరెళ్ల యాదయ్య, పొనగాని బిక్షపతి, నాయిని పుల్లారెడ్డి, కన్నబోయిన అంజయ్యను ఎన్నుకున్నారు.

# రైతుల అభివృద్ధి సహకార శాఖ ధ్యేయం

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ మరియు సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల్లో భాగంగా మునుగోడు కేంద్రంలో రైతు వేదిక నందు ది నలగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మునుగోడు మేనేజర్ రాగిణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ హాజరైనారు. మరియు నియోజకవర్గంలోని సహకార సంఘం అధ్యక్షులు ,మునుగోడు నియోజకవర్గంలోని 5 సహకార సంఘాలు ద్వారా నియోజకవర్గంలోని రైతులకు అందుతున్న సేవలను పి. సుఖేందర్ కార్యదర్శి గుర్తుచేశారు. ఇందులో ముఖ్యంగా నియోజకవర్గంలో సహకార సంఘాల ద్వారా ప్రతి గ్రామంలో ని రైతులకు పంట రుణములు 2025 26 సంవత్సరంలో దాదాపు 2016 మందికి గాను 36 కోట్ల 80 లక్షల రూపాయలు రుణాలు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 16 కోట్ల 14 లక్షలు రుణమాఫీ అయిందని తెలియజేశారు. నియోజకవర్గంలోనీ రైతులకు కావలసిన విత్తనములు విరివిరిగా అమ్మకాలు గారికి దాదాపు 16 కోట్ల వ్యాపారాన్ని రైతులకు అందుబాటు నుంచి సేవలు చేయడం జరుగుతుంది అదే విధంగా ఇట్టి సంఘాల ద్వారా రైతులు పండించిన వరి ధాన్యాన్ని సేకరించడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటివరకు రబ్బి సీజన్లో 50వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాలో 10 కోట్ల డబ్బులు జమ




జరిగేటట్లు చేశారు ఇట్టి 5 సంఘాల్లో 2025 , 26 సంవత్సరంలో నూతన సభ్యత్వాలు చేర్చుకోవడం జరిగిందన్నారు.. ఇట్టి సంఘాలు ప్రతి సంవత్సరంలో ఆడిట్ రిపోర్ట్ ప్రకారంగా దాదాపు 30 లక్షల లాభాల్లో ఉన్నాయి ఇటి 5 సంఘాల్లో మునుగోడు కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం లో రైతులకు 100 ఏంటి గోదాం కొత్తగా నిర్మించి ఆఫీసుకు రెండు అంతస్తు బిల్డింగ్ కట్టడం జరిగింది. రైతు సేవ సహకార సంఘం చండూరు నందు 500 మెట్రిటన్ గోడౌన్ నూతనంగా నిర్మించిన నిర్మాణంలో ఉన్నది అదే విధంగా చండూరు మండల రైతులకు మరింత సేవ చేసేందుకు గోదాము నందు అట్టి ప్రాంత రైతులకు ఎరువులు నమ్మకం జరుపుటకు తెరట్టుపల్లి నందు గోదాము ఏర్పాటు చేయనైనది. ఇట్టి సంఘాల ద్వారా రైతులకు మరింత సేవ చేయాలని సహకార సంఘాల చైర్మన్ లను ఆయన కోరారు. సహకార కేంద్ర బ్యాంక్ నల్గొండ జిల్లా వారి ద్వారా అందిస్తున్న స్వల్పకాలిక, దీర్ఘకాలిక, గోల్డ్ లోన్, ఫిక్స్ డిపాజిట్లు, గృహ లోన్లను ప్రతి ఒక్క రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఉద్యానవన శాఖ ద్వారా అందిస్తున్న సబ్సిడీ ద్వారా వస్తున్న వివిధ రకాల మొక్కలను పెంచి పంట దిగుబడి ఎక్కువగా తీసుకోవాలని రైతులకు సూచించారు. ఏడిఏ వేణుగోపాల్,తహశీల్దార్ నరేష్,సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ జ్యోతిర్మయి, సీనియర్ ఇన్స్పెక్టర్ రమేష్, ఆడిటర్ రేణుక, కమలాకర్, ఏఎంసి సెక్రెటరీ రఘుపతి , ఉద్యానవన శాఖ విద్యాసాగర్ , ఏవో మునుగోడు పద్మజ, నియోజకవర్గంలోని ఏఈఓలు, నరసింహ, యాదగిరి, వాజిద్ అంబేద్కర్,శివన్నగూడెం సొసైటీ చైర్మన్ బాల నరసింహ, మరియు పాలకవర్గం,ఎన్డీసీసీబీ బ్రాంచ్ మేజర్ రాగిణి గారు(మునుగోడు ) అనుముల భరత్ గారు(చండూరు ) ఉదయ్ గారు (గుర్రంపోడు) మునుగోడు బ్యాంక్ సూపర్వైజర్ నరేష్, ఏ ఏం సి డైరెక్టర్లు కుంభం చెన్నారెడ్డి, ఎస్ కే హైమద్ ,మరియు నియోజకవర్గంలోని 5 సహకార సంఘాల పాలకవర్గ సభ్యులు మరియు సంఘ సెక్రెటరీలు ,సిబ్బంది, ప్రజా ప్రతినిధులు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# పేదింటి పెళ్లికి ఆర్థిక సహాయ అందచేసి మానవత్వం చాటుకున్న కొప్పుల హరిదీప్ రెడ్డి

**ఆపదలో ఉన్న వారికి అండగా 'కెహెచ్ఆర్ ఫౌండేషన్'**

**-- ఇరవై వేల రూపాయల ఆర్థిక భరోసా పెద్దన్నలా వచ్చి ఆదుకున్నారు మారబోయిన హరీష్ సోదరి పెళ్లికి కెహెచ్ఆర్ ఫౌండేషన్ సాయం**

**సేవా పథంలో కొప్పుల హరిదీప్ రెడ్డి ఆత్మకూరులో పేద కుటుంబానికి అభయం.**



**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు (ఎం), మే 06 :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు మారబోయిన హరీష్ కుటుంబం గత కొన్నేళ్లుగా తండ్రి కుమార్ మరణంతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. తాజాగా వారి ఇంట్లో చిన్న కూతురు పెళ్లి నిశ్చయం కావడంతో ఆర్థిక భారం పెరిగిన తరుణంలో కెహెచ్ఆర్ ఫౌండేషన్ అండగా నిలిచింది. కెహెచ్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి ఆ కుటుంబానికి రూ. 20,000/- నగదును అందజేశారు. "కుటుంబంలో పెద్ద దిక్కు లేరనే లోటు రానివ్వకుండా, ఒక అన్నలా నేనున్నాను" అంటూ హరిదీప్ రెడ్డి ఆ కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో యాట ప్రవీణ్, రాజు, మల్లేష్, రమేష్, లింగస్వామి, వినోద్, దిలీప్, శశి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలలో పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు ఎలిమినేటి సందీప్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం)మే 06:** నాగారం సాయి గ్రాండ్ కన్వెన్షన్లో శ్రీ లక్ష్మి నరసింహ ఆచార్యులు కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు ఎలిమినేటి సందీప్ రెడ్డి,ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద భిక్షమయ్య గౌడ్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి,వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# యువత టెక్నాలజీకి అనుగుణంగా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సుంకిరెడ్డి రాఘవేందర్




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి** టాస్క్, కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ సంయుక్త భాగస్వామ్యంతో ఏర్పాటైన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఘనంగా బుధవారం ప్రారంభించారు. ఐ టి ఈ అండ్ సి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా మంథనిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐటీ, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, స్థానిక ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, టాస్క్ సి.ఇ.ఓ నితిన్ కుమార్ రెడ్డి, టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్‌ను మరింత బలోపేతం చేసి, యువతను భవిష్యత్ టెక్నాలజీలకు సిద్ధం చేయాలనే దిశగా ఈ కేంద్రం ఏర్పాటు చేయబడిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని స్కిల్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుండగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు పెంచేందుకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా యువతకు ఇండస్ట్రీకి అనుగుణమైన స్కిల్ ఆధారిత శిక్షణ, ఆధునిక ూ× ప్రాక్టీస్, టెక్నాలజీ ట్రైనింగ్, రియల్ టైమ్ ప్రాజెక్టులపై పని చేసే అవకాశాలు, ప్రముఖ సంస్థలతో కలసి ప్లేస్మెంట్ సపోర్ట్, డేటా సెంటర్ టెక్నాలజీలపై ప్రత్యేక అవగాహన అందుబాటులోకి రానున్నాయని,టాస్క్ మరియు కంట్రోల్ ఎస్ సంస్థల భాగస్వామ్యంతో ఏర్పాటైన ఈ కేంద్రం విద్యార్థులు, నిరుద్యోగ యువతకు శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలకు వేదికగా మారనుందని, ముఖ్యంగా మారుతున్న టెక్నాలజీ అవసరాలకు అనుగుణంగ యువతను తీర్చిదిద్దడంలో ఈ జశీజు కీలక పాత్ర పోషించనుందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ప్రపంచం వేగంగా ూ× మరియు ఆధునిక టెక్నాలజీల వైపు దూసుకెళ్తోంది. ఇలాంటి సమయంలో యువతకు సరైన నైపుణ్యాలు అందించడం అత్యంత అవసరం. టాస్క్ ద్వారా అందిస్తున్న ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ యువతకు ప్రాక్టికల్ నాలెడ్జ్, ఇండస్ట్రీ అనుభవం అందించి, వారిని ఉద్యోగాలకు సిద్ధం చేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల యువత ఈ గొప్ప అవకాశాలను వినియోగించుకొని ఉపాధి అవకాశాలు పొందాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రదినిధుల, నాయకులతో పాటు, టాస్క్ సభ్యులు బృందం తదితరులు పాల్గొన్నారు.



## కొమ్మగాల మల్లయ్య పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించి బీర్ల ఫౌండేషన్ ద్వారా 5వేల ఆర్థిక సహాయం

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం)మే 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)కొరటికల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త కొమ్మగాల మల్లయ్య మృతి చెందినాడు వారి పార్థివ దేహానికి కొరటికల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించారు.అదేవిధంగా బీర్ల ఫౌండేషన్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సాయంగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొరటికల్ గ్రామ సర్పంచ్ కట్టెకోల సుశీల హనుమంత్ గౌడ్,ఉప సర్పంచ్ మామిడి నర్సిరెడ్డి,పాల సంఘం చైర్మన్ కందటి దశరథ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బొడిగె వెంకటయ్య గౌడ్ ,శ్రీరాముల లక్ష్మీనారాయణ ,శ్రీరాముల ఋషి ,శ్రీరాముల లింగయ్య, కందుల మల్లేష్ ,కోల సత్తయ్య, చుంచు నరసయ్య ,చుంచు బాలరాజు ,నల్ల మహేష్ ,గజ్జెల ఎల్లయ్య ,చుంచు కిష్టయ్య ,జోగు ఉప్పలయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## రూ.2,50,000 ఎల్ఓసి చెక్కు అందజేత



**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు మున్సిపాలిటీకి చెందిన మహమ్మద్ నజీర్ కుమారుడు అయాన్ అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్య చికిత్స కోసం చండూరు కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయాన్ని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి తెలియపరచగా, బాధితుడికి ఎమ్మెల్యే 2,50,000/- రూపాయల ఎల్ఓసిని మంజూరు చేపించారు. అట్టి చెక్కును బుధవారం నాడు చండూరు మున్సిపాలిటీ అతిథి గృహం నందు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్స్, కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా అయాన్ తండ్రి నజీర్ కు అందించారు. బాధితుని తండ్రి అయిన మహమ్మద్ నజీర్ మాట్లాడుతూ నాకు ఉన్న ఇద్దరు పిల్లలు అనారోగ్యంతో ఉన్నారని, గత నెల 20వ తేదీన మా అమ్మాయికి 2,50,000/- రూపాయలను అందించారని, ఈరోజు మళ్లీ మా బాబుకు 2,50,000/- రూపాయల ఎల్ఓసిని అందించారని, మొత్తం 2,50,000/- రూపాయల ఎల్ఓసి ని 15 రోజుల వ్యవధిలో అందించి మా పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుతున్న దేవుడు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అని,మా కుటుంబం ఎప్పుడు ఆయనకు రుణపడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడి సుష్మా వెంకన్న, కల్మికొండ పారిజాత జనార్ధన్, కటకం రమేష్, ఋషిపాక వాసు, కో ఆప్షన్స్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, ఖలీల్, షరీఫ్, మోగుదాల వెంకన్న, భీమనపల్లి శేఖర్, పున్న ధర్మేందర్, పన్నాల లింగయ్య,భూతరాజు వేణు, ఐతరాజు మల్లేష్, పున్న సైదులు, నల్ల సత్యనారాయణ, గజ్జల కృష్ణారెడ్డి, లతీఫ్, కిరణ్, బోడ వెంకటేశం, బోడ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక



**-ఆదర్శ రైతులకు ఘన సన్మానం**

**-మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్**

**-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**

**-వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి**

చౌటుప్పల్, మే 06, క్రైమ్ మిర్రర్:

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం ఎస్ఐ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఆధ్వర్యంలో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుర చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఉపయోగం కొరకు మార్కెటింగ్ శాఖ ద్వారా రైతులకు తార్పాలిన్స్, ఎలక్ట్రానిక్ కాంటాలు, వడ్లు తూర్పార పట్టే ఆటోమేటిక్ మిషన్లు, మ్యాచర్ మీటర్స్ వంటి సకల సదుపాయాన్ని అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. అలాగే మార్కెటింగ్ శాఖ ప్రాముఖ్యత, నివేదిక,రైతుబంధు,రైతు బీమా, వాణిజ్య పంటల మార్పిడి, ఆయిల్ ఫాం సాగు వంటి విషయాలను రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం పుర చైర్ పర్సన్ మొగుదుల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ... రైతులు పండించిన ధాన్యాన్ని వ్యవసాయ మార్కెట్ కు తీసుకువచ్చి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. అనంతరం ఆదర్శ రైతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెనగొని అంజయ్య, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు,ఏడిఏ వెంకటేశ్వర్లు, ఆర్ ఐ సుధాకర్, కోపరేటివ్ బ్యాంక్ మేనేజర్ భాగ్యశ్రీ, కోపరేటివ్ సొసైటీ అధికారి సురేష్, ఏ ఈ ఓ కావ్య, మార్కెట్ కమిటీ గౌరవ సభ్యులు చంద్రకళ, పబ్బు శ్రీకాంత్ గౌడ్,కౌన్సిలర్లు చింతల ఉమామహేశ్వరి సాయిలు, మార్కెట్ కమిటీ కార్యదర్శి వి రవీందర్ రెడ్డి, ఏపీఎం యాదయ్య, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

# 23వ డివిజన్ అభివృద్ధికి చిరునామా...
# మక్బూల్ సేవలు అభినందనీయం

- పువ్వాడ అజయ్ అడుగుజాడల్లో ప్రజాసేవకు కొత్త నిర్వచనం ఇచ్చిన నేత

- అభినందన సభలో శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘన సత్కారం

అభినందన సభలో ప్రత్యేక ఆకర్షణగా ఐదేళ్ల ప్రజాసేవ ఫోటో ఎగ్జిబిషన్..

- "నా శ్వాస ఉన్నంతవరకు గులాబీ జెండా నీడలోనే ఉంటా" -- ఎస్.కె. మక్బూల్





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** 23వ డివిజన్ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందిన మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బూల్ సేవలను పలువురు నాయకులు కొనియాడారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆయన పదవీకాలం ముగిసిన సందర్భంగా ముస్తఫానగర్ కమ్యూనిటీ హాల్‌లో ఘన అభినందన సభ నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీగా హాజరై పుష్పగుచ్ఛాలు, శాలువాలతో మక్బూల్‌ను సత్కరించారు. సభ అంతా అభిమానంతో, భావోద్వేగంతో నిండిపోయింది. ఈ సందర్భంగా మాజీ ఏఎంసీ చైర్మన్ ఆర్‌జేసీ కృష్ణ, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు మాట్లాడుతూ... ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ 23వ డివిజన్‌ను అభివృద్ధి దిశగా నడిపించిన నాయకుడు మక్బూల్ అని ప్రశంసించారు. రాజకీయాల్లో వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతూ, ప్రజల సంక్షేమాన్నే ధ్యేయంగా తీసుకుని పనిచేసిన ఆయన సేవలు అభినశీదనీయమని పేర్కొన్నారు.



కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రజలకు అండగా నిలిచి ఉచిత మందుల పంపిణీ, వ్యాక్సినేషన్ కార్యక్రమాలు, అంగన్‌వాడీల అభివృద్ధి, పార్కుల ఏర్పాటు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ముఖ్యంగా కమ్యూనిటీ హాల్ ద్వారా నిరుద్యోగ మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడంలో మక్బూల్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు.

అనంతరం మాజీ కార్పొరేటర్ షేక్ మక్బూల్ మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. 'నా కుటుంబానికి ఎంత ప్రాధాన్యత ఇస్తానో, నా డివిజన్ ప్రజలకు కూడా అంతే ప్రాధాన్యత ఇస్తాను. ప్రజల ఆశీస్సులు, నాయకుల ప్రోత్సాహమే నా రాజకీయ ప్రస్థానానికి బలం,' అని పేర్కొన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సహకారంతోనే అనేక ప్రజాప్రయోజన కార్యక్రమాలు చేపట్టగలిగానని చెప్పారు. 'నేను పార్టీ మారే ప్రసక్తే లేదు. నా శ్వాస ఉన్నంతవరకు గులాబీ జెండా నీడలోనే కొనసాగుతాను,' అంటూ బీఆర్ఎస్ పట్ల తన నిబద్ధతను స్పష్టం చేశారు. ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుంటానని, పదవి ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పని చేయడం ఆపబోనని హామీ ఇచ్చారు.

మాజీ కార్పొరేటర్ షేక్ మహబూబ్ అభినందన సభలో ఏర్పాటు చేసిన 23వ డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలకు చెందిన ఫోటో ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది..

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మక్బూల్ స్నేహితులు షేక్ ఇస్మాయిల్, గడ్డం లింగమూర్తి, సభాధ్యక్షులు రాంరెడ్డి, లియావత్ అలీ, కన్నోజు కిరణ్ కుమార్, సయ్యద్ షఫీ, స్థానిక బి ఆర్ఎస్ నాయకులు ఎస్ కే ఇలియాస్, ఎస్కే లాల, కరీముల్లా, సలీం, అజ్జు, 21 వ డివిజన్ అధ్యక్షులు ఉస్మాన్, మునాఫ్, జాకీర్, ఎంపీజే అధ్యక్షులు ఖాసిం విశ్రాంత డ్రైవర్ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు హకీమ్, బి ఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి షేక్ షకీనా, నసీర్, మహిళ సంఘం నేతలు ఎల్ ఝాన్సీ, సలీమా బేగం, జ్యోతి, విమల, ఆర్పీ మహేశ్వరి, బతుకమ్మ, శ్రీలత, రాణి, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవనం కోసం క్రీడల పాత్ర కీలకం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా జిహెచ్ఎంసీ బడంగ్‌పేట్ సర్కిల్-16 డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య ఆధ్వర్యంలో 58వ డివిజన్ ప్రశాంతి హిల్స్ ప్రభుత్వ మైదానంలో సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రా రెడ్డి, టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అతిథులు క్రీడాకారులు, కోచ్‌లతో ఆత్మీయంగా ముచ్చటించి, క్రమశిక్షణతో శిక్షణ పొందుతూ క్రీడల్లో రాణించాలని వారిని ప్రోత్సహించారు. అలాగే మైదానంలోని క్రీడా సదుపాయాలను పరిశీలించి, వసతుల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. సమాజంలో ఆరోగ్యకర జీవనశైలిని అలవాటు చేయడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని వారు పేర్కొన్నారు. ఈ సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్‌లో కబడ్డీ, క్రికెట్, కరాటే, ఖోఖో తదితర క్రీడా విభాగాల్లో శిక్షణ అందించబడుతుంది. అనుభవజ్ఞులైన



కోచ్‌ల ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వబడుతూ, విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా కార్యక్రమం నిర్వహించబడుతోందని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఇన్స్పెక్టర్ సంతోష్, డా.ప్రవీణ్, ఏఈ గంగాప్రసాద్, హరీష్, సౌజన్య, ఇతర అధికారులు, కోచ్‌లు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## సర్పంచుకు ధన్యవాదాలు తెలిపిన ఉపాధి హామీ కార్మికులు

**క్రైమ్ మిర్రర్(ఆత్మకూరు ఎం)మే06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాయిపల్లి గ్రామ పంచాయతీ బుధవారం రోజు గ్రామ సర్పంచ్ ఇందిరాల అంజయ్య, ఉప సర్పంచ్ పంజాలరామకృష్ణ, వార్డు మెంబర్లు ఉపాధి హామీ పనులు పరిశీలించి పనిచేస్తున్న ఉపాధి హామీ కార్మకులకు ఎండలు ఎక్కువగా ఉన్నాయని ఉదయం త్వరగా వచ్చి పనులు చేసి వెళ్ళాలని కార్మికులకు సూచించారు. అనంతరం ఉపాధి హామీ కార్మకులకు మజ్జిగ సప్లై చేయడం జరిగింది.మజ్జిగను అందచేసినందుకు సర్పంచుకీ ధన్యవాదాలు తెలియజేసిన ఉపాధి హామీ కార్మికులు.

## ఇన్చార్జ్ లాల్ బీ మేడం ఆధ్వర్యంలో తిరుమలాపూర్‌లో పౌష్టికాహార పంపిణీ...!



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలంలోని తిరుమలాపూర్ గ్రామం రెండో అంగన్‌వాడీ కేంద్రం ఇన్చార్జ్ లాల్ బీ మేడం పర్యవేక్షణలో గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారులకు 'టేక్ హోమ్ రేషన్' పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ కాశి అంజలి గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరై, లాల్ బీ మేడం ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పౌష్టికాహార ప్యాకెట్లను అందజేశారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను లబ్ధిదారులకు సక్రమంగా చేరవేయడంలో లాల్ బీ మేడం చేస్తున్న కృషిని అభినందించారు. గర్భిణులు మరియు బాలింతలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని, ప్రభుత్వం అందిస్తున్న ఈ పోషకాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారుల్లో పోషకాహార లోపం తలెత్తకుండా అంగన్‌వాడీ సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.?ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ లాల్ బీ మేడం, వార్డ్ మెంబర్ ఓబులాపురం లచ్చయ్య ఆయా రాజమ్మ మరియు గ్రామానికి చెందిన మహిళలు పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందుతున్న సేవలు మరియు పౌష్టికాహారం పట్ల స్థానిక మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

## రైతులను ఇబ్బంది పెట్టొద్దు : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి** కల్వకుర్తి మండల పరిధిలోని కాటన్ మిల్లు వద్ద ఉన్న జిన్నింగ్ మిల్లు లో మొక్క జొన్న రైతులు ఇబ్బందులు పడుతున్నారని విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి బుధవారం జిన్నింగ్ మిల్లు వద్దకు వెళ్లారు. అక్కడ ఉన్న గోదాంలను పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా మక్కలను కొనుగోలు చేయాలని జిల్లా అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, హరిశ్వర్ రెడ్డి, సీఐ నాగార్జున తదితరులు ఉన్నారు.



## వంటగ్యాస్ ధరలను తగ్గించాలని తహసిల్దార్ కు వినతి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి** పెంచిన వంట గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ముందు చూపు లేక పోవడం ద్వారా రాష్ట్రంలో ఏర్పడ్డ వంట గ్యాస్, డీజిలు, పెట్రోల్ కొరతను తక్షణమే నివారించకపోతే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఎన్డీఏ అధికారంలోకి రాక ముందు 450రూపాయలు ఉన్న సిలిండర్ ధర నేడు 900 రూపాయలు పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. కమర్షియల్ సిలిండర్ ధరలైతే ఆకాశాన్ని తాకేలా పెరిగాయని అన్నారు. పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని వినతి పత్రాన్ని తహసిల్దార్ ఇబ్రహీం కు అందజేశారు. సిపిఐ మండల నాయకులు గంజి శివుడు, శివరాం, వానరాశి శివ తదితరులు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన



**ఎల్బీనగర్ మే 6 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఆర్టీసీ సూపర్వైజర్ కాలనీలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, భక్తి భావంతో నిర్వహించే ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. దేవాలయ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, హయత్‌నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నగోని శ్రీధర్ గౌడ్, భాస్కర్ సాగర్ దేవాలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిర్మిస్తున్న ఎయిర్ టెల్ టవర్ నిర్మాణ పనులను అడ్డుకున్న మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ కాలనీలో వీధి నెంబరు 06, అక్రమంగా టవర్ నిర్మాణ పనులు ప్రారంభించారని కాలనీవాసులు డివిజన్ మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ కాలనీకి చేరుకొని టవర్ నిర్మాణ పనులను అడ్డుకున్నారు. ఇంటి యజమాని కి స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ తో ఫోన్లో మాట్లాడడం జరిగింది. కాలనీ వాసుల తీవ్ర అభ్యంతరం మేరకు టవర్ నిర్మాణ పనులను విరమించుకుంటున్నానని యజమాని సిఐ కి తెలిపారు. మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో కాలనీవాసులు స్థానిక సీఐ కి కాలనీలో ఎటువంటి టవర్ నిర్మాణ పనులు చేపట్టవద్దని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు యాదగిరి, శ్రీకాంత్,నీలం సతీష్,ఇస్మాయిల్, నర్సింగ్,ఉపేందర్, బాబు, పవన్, శ్రీకాంత్, సురేష్, శివ, శ్రీను,సాయి ,శేఖర్,చిన్న, సురేష్ గౌడ్, రామూర్తి, శ్రీను, నరేష్, యోనా, దేవిడ్, మహేష్,సురేష్, రమ్య, నయోమి, నాగమణి, సావిత్రి, లక్ష్మీ, స్వర్ణ, ప్రశాంతి,మౌనిక, కాల్ నివాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మానవాళి విముక్తి సిద్ధాంతమే మార్క్సిజం



సిపియం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** సమస్త ప్రజలను దోపిడీ నుంచి విముక్తి చేసే సిద్ధాంతమే మార్క్సిజం అని సిపియం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు.స్థానిక సుందరయ్య భవనంలో సిపియం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ అధ్యక్షతన జరిగిన మార్క్సిజం సమకాలీనత సవాళ్ళు అనే అంశంపైన జరిగిన చర్చా కార్యక్రమంలో ముఖ్య వక్తగా ఆయన పాల్గొని ప్రసంగించారు. కార్ల్ మార్క్స్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించి మార్క్సిజం ప్రాధాన్యత గురించి వివరించారు. పెట్టుబడిదారీ సమాజంలో ఆర్థిక సంక్షోభం రోజు రోజుకు తీవ్రమవుతోందని ఆయన అన్నారు. ఇప్పుడు ఇది యుద్ధ రూపంలో ప్రపంచాన్ని కబళించేలా ప్రమాదకరంగా మారుతోందని తెలిపారు. ఇది ఒక దేశానికి ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితమైన సమస్య కాదని, ఇది ప్రపంచ వ్యాపిత సమస్య అని తెలిపారు. దీని వలన నిరుద్యోగం, ధరల పెరుగుదల విపరీతంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంకెలు, జీడీపీ లెక్కలలో దేశ దేశాల ఆర్థిక వ్యవస్థలు బలపడుతున్నట్లు పెట్టుబడిదారీ మీడియా సంస్థలు, మేధావులు ఊదరగొడుతున్నారని ఇదంతా తప్పుడు ప్రచారమని ఆయన తెలిపారు. ప్రజల యొక్క కొనుగోలు శక్తి తీవ్రంగా తగ్గిపోతోందని దీంతో ప్రజలు కనీస అవసరాలను కూడా తీర్చుకునేందుకు అవసరమైన వస్తు సేవలను వినియోగించుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంక్షోభ కాలంలో ప్రభుత్వాలు ప్రజలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. అయితే అందుకు విరుద్ధంగా ప్రభుత్వాలు ప్రజలను గాలికి వదిలేసి పెట్టుబడిదారులకు, కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసే పనిలో ఉన్నాయని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వాలు ఇలానే పెట్టుబడుదారుల, కార్పొరేట్ కంపెనీల ఆర్థిక ప్రయోజనాల కోసమే పని చేస్తాయని, ప్రజలను దోచుకునే వారికి పూర్తి స్థాయిలో సహకరిస్తాయని మార్క్స్ చేసిన విశ్లేషణను ఆయన వివరించారు. సమాజంలో అందరికీ సౌకర్యవంతమైన జీవన ప్రమాణాలు అందాలంటే దోపిడి వర్గ పెట్టుబడిదారీ సమాజంలో అది సాధ్యం కాదని ఆయన తెలిపారు. ఏయే బడా వ్యాపారవర్గాలు, కార్పొరేట్ కంపెనీలైతే ప్రజల శ్రమను జ్ఞానాన్ని దోచుకొని సంపదను తమ ఇళ్లకు తరలిస్తున్నాయో ఆ వర్గాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడినప్పుడే సమస్త సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. ఈ పోరాటాన్నే మార్క్స్ వర్గ పోరాటం అన్నారని, వర్గ పోరాటం ద్వారానే ప్రజలందరికీ అనుకూలమైన మంచి సమాజ నిర్మాణం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ విషయాలను ఎప్పటికప్పుడు ప్రజలకు ఓపికగా వివరిస్తూ,చైతన్య పరుస్తూ వారిని వర్గ పోరాటాలకు సిద్ధం చేయడమే కమ్యునిస్టుల కర్తవ్యం అని ఆయన స్పష్టం చేశారు. కమ్యునిస్టులు నిరంతరం పాలక దోపిడీ వర్గాలకు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరిస్తూ ఉంటారు కాబట్టే వారి శక్తిని తగ్గించే ప్రయత్నం చేస్తారని అన్నారు. అందులో భాగంగానే ఎన్నికలలో కమ్యునిస్టులను ఓడించడం కోసం అన్ని రకాల దోపిడీ వర్గ పార్టీలు ఏకం అవుతాయని తెలిపారు. ఈ నేపధ్యంలోనే కమ్యునిస్టులకు ఓట్లు సీట్లు కూడా తగ్గుతాయని ఇది సాధారణ విషయమని తెలిపారు. అయితే కమ్యునిస్టుల బలం కేవలం ఓట్లు సీట్లలో మాత్రమే ఉండదని వారి బలం ప్రజలను ఐక్యం చేస్తూ ప్రజా ఉద్యమాలను నిర్మించే కృషిలో ఉంటుందని అన్నారు. ఈ పనిని ఓట్లు సీట్లతో సంబంధం లేకుండా, ప్రజలను అంటి పెట్టుకొని వారిని కుల మత ఇతర విభజన వాదాలకు అతీతంగా ఐక్య పరచడం ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ తరహా సిద్ధాంత కార్యాచరణ విశ్లేషణను కార్ల్ మార్క్స్ చాలా స్పష్టంగా తన రచనలో చేశారని అన్నారు. ఈ అవగాహనతో ప్రజలతో మమైకమై ప్రజల కోసం పని చేయడం ద్వారానే కార్ల్ మార్క్స్ కు నిజమైన నివాళి అర్పించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపియం సీనియర్ నాయకులు యం సుబ్బారావు, సిపియం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, విద్యా విభాగం నాయకులు బోడపట్ల రవీందర్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ఉద్యోగాల కోతలకు వ్యతిరేకంగా ఏఐవైఎఫ్ పోస్ట్‌కార్డు ఉద్యమం

**-ప్రధాని ి రైల్వే మంత్రికి పోస్టుకార్డులు యువత ఆగ్రహం వెల్లువ**

**-ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్**



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ వద్ద పోస్ట్ కార్డు ఉద్యమం కొనసాగింది.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ భారత రైల్వేలో 2 శాతం ఉద్యోగాల కోత నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ,ఇప్పటికే ఉన్న మూడు లక్షల ఖాళీలను భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆర్ఆర్‌బీ పరీక్షల ఫలితాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మండల కౌన్సిల్ ఆధ్వర్యంలో పోస్ట్‌కార్డు ఉద్యమం నిర్వహించడం జరిగింది.దేశ ప్రధాని మరియు రైల్వే మంత్రికి పోస్టుకార్డులు పంపించారు.ఈ పోస్టుకార్డుల ద్వారా రైల్వే ఉద్యోగాలపై కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తూ యువత తమ ఆందోళనను వ్యక్తం చేశారు.

భారత రైల్వేలో మొత్తం 14,80,455 పోస్టులు ఉండగా ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది సుమారు 10 లక్షలే ఉన్నారని తెలిపారు.దాదాపు 3 నుండి 4 లక్షల వరకు ఖాళీలు ఉన్నాయని, అలాంటి పరిస్థితిలో రైల్వే బోర్డు తీసుకున్న 2 శాతం ఉద్యోగాల కోత (29,608 పోస్టులు) నిర్ణయం పూర్తిగా అన్యాయమని అన్నారు.ఇప్పటికే లక్షల సంఖ్యలో ఖాళీలు ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయకుండా, మరోవైపు ఉద్యోగాలను తగ్గించడం యువత భవిష్యత్తుపై నేరుగా దాడి అని ఏఐవైఎఫ్ విమర్శించింది. ఖాళీలు ఉన్నప్పుడు నియామకాలు ఎందుకు చేపట్టడం లేదు,ఆర్ ఆర్ బి పరీక్షల ఫలితాలు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయి అని అన్నారు. ఉద్యోగాలను పెంచాల్సింది పోయి ఎందుకు తగ్గిస్తున్నారు అని అన్నారు.ఇది సంస్కరణనా,లేక ఉద్యోగాల నిర్మూలనా అని ప్రశ్నించారు.ఇప్పటికైనా రైల్వేలోని అన్ని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి2 శాతం ఉద్యోగాల కోత నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలి

**ఆర్ ఆర్ బి పరీక్షల ఫలితాలను వెంటనే విడుదల చేయాలి**

యువతకు శాశ్వత ఉపాధి అవకాశాలు కల్పించాలిఈ యువజన వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించకపోతే దేశవ్యాప్తంగా భారీ స్థాయి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మారోజు నరసింహాచారి, సహాయ కార్యదర్శి గుండెగోని నాగరాజు, కనకపోయిన నందు, రాకేష్,ఏఐవైఎఫ్ మాజీ నాయకులు సల్వాది రవీందర్, బొడిగ సుదర్శన్, కట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.